క్లుప్తంగా

వలంటీర్ల సేవలు అద్వితీయం



వలంటీర్లకు నియామక పత్రాలు అందజేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

సాక్షి, భీమవరం: ప్రజలకు వలంటీర్లు అందిస్తున్న సేవలు అద్వితీయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో కొత్తగా నియమితులైన 20 మంది వలంటీర్లకు బుధవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇంటి ముంగిటకు పాలన తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టారని అన్నారు. వలంటీర్లు ప్రజాసేవలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

నేడు ఉండిలో జగనన్న ఆరోగ్య సురక్ష

ఉండి: నియోజకవర్గ కేంద్రం ఉండిలో గురువారం ఉదయం 9:30 గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్కే ఆంజనేయరాజు, సర్పంచ్ కమతం సౌజన్య తెలిపారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పైపులైన్ పనులకు శంకుస్థాపన

ఉండి: మండలంలోని కోలమూరులో పైపులైన్ విస్తరణ, నూతన ఫిల్టర్ బెడ్ నిర్మాణ పనులకు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ జల్ జీవన్ మిషన్ నిధులు రూ.47 లక్షలతో పైపులైన్ విస్తరణ పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. అలాగే మరింత సురక్షితమైన తాగునీటిని అందించాలనే ఉద్దేశ్యంతో కొత్త ఫిల్టర్ బెడ్ నిర్మాణాన్ని కూడా చేపట్టనున్నట్లు పీవీఎల్ తెలిపారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో ఎక్కడా తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ నడింపల్లి సత్యవతి, ఉప సర్పంచ్ నడింపల్లి రామకృష్ణంరాజు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గంధ్రాజు రాజేష్, ఎంపీటీసీ పేరిచర్ల అరుణ భార్గవి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

ఆకివీడు: గ్రామ వలంటీర్ పోస్టులకు ఈనెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ కె.వాణి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. మందపాడు గ్రామంలో బీసీ–డి మహిళ, ఆకివీడు–2, 3లో మహిళ, ఓసీ జనరల్ వ్యక్తులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారులు 10వ తరగతి ఉత్తీర్ణులై, సంబంధిత గ్రామ సచివాలయ పరిధిలో నివసిస్తూ ఉండాలని పేర్కొన్నారు.

ఎరువుల వాడకాన్ని నియంత్రించాలి

పాలకోడేరు: రసాయనిక ఎరువులు వాడకాన్ని నియంత్రించేందుకు సేంద్రియ వ్యవసాయమే శరణ్యమని జిల్లా పంచాయతీ అధికారి జీకేవీ మల్లికార్జునరావు అన్నారు. జిల్లాలోనే మొట్టమొదటి సారిగా పాలకోడేరు మండలంలోని గొరగనమూడి రైతు భరోసా కేంద్రంలో ఆర్గానిక్ వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీ, విక్రయ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ 1960లో ఆహార కొరతను అధిగమించేందుకు ఆధునిక వ్యవసాయ విప్లవాన్ని అభివృద్ధి చేసేందుకు శాస్త్రవేత్తలు ఎంతగానో కృషి చేశారని అన్నారు. అయితే రైతులు రసాయనిక ఎరువులను విచ్చలవిడిగా వాడటం వల్ల భూములు సారవంతాన్ని కోల్పోయాయని తెలిపారు. దీనికి విరుగుడు సేంద్రియ వ్యవసాయం చేపట్టడమేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మురళీ గంగాధరరావు, సర్పంచ్ గొట్టుముక్కల వెంకట శివరామరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్

పాలకోడేరు: శృంగవృక్షం హైస్కూల్‌లో చదివిన 1984–85 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాఠశాల క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్ నిమిత్తం బుధవారం రూ.20 వేల నగదును హెడ్ మాస్టర్ తోట కాశీజగన్నాథంకు అందజేశారు. కార్యక్రమంలో పీఈటీలు మహ్మద్ ఖుద్దూస్, కె.చిట్టిబాబు, పూర్వ విద్యార్థులు గులిపల్లి సత్యనారాయణ, బురాబత్తుల దుర్గారావు, పాలా దుర్గారావు, గుమ్మాపు ఆశీర్వాదం, మేడిది జాన్సన్ పాల్గొన్నారు.

21న ప్రత్యేక లోక్ అదాలత్

తణుకు అర్బన్: ఈనెల 21వ తేదీన తణుకు కోర్టులో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని నాల్గో అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్‌పర్సన్ డి.సత్యవతి తెలిపారు. తణుకు కోర్టులో బుధవారం ప్రత్యేక లోక్ అదాలత్‌పై విలేకరులకు పలు విషయాలు వెల్లడించారు. ముఖ్యంగా తణుకు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న మోటార్ వాహన ప్రమాద కేసులు, భూ నష్ట పరిహారం కేసులకు సంబంధించి కక్షిదారుల సౌకర్యార్థం ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

పేదల ఆరోగ్యానికి మరింత భరోసా

గ్రామగ్రామాన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు విశేష స్పందన

ఆకివీడు: పేదవానికి ఆరోగ్యమే మహాభాగ్యమని, ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయడంతో పేదవాడి ఆరోగ్యానికి మరింత భరోసా దక్కిందని వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. మండలంలోని అజ్జమూరు సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం బుధవారం జరిగింది. శిబిరంలో పాల్గొన్న త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళి, ఏఎంసీ చైర్మన్ రసూల్ బీబీ, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య, ఎంపీపీ కఠారి జయలక్ష్మి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చెలంకూరి చలపతిరావు, జేసీఏ మండల కన్వీనర్ పుప్పాల పండు, నాయకులు తోట దుర్గారావు, చందన చిన్నా, తోట రాంబాబు, మంచ్యాల నానాజీ, దేవస్థానం చైర్మన్ తోట సీతయ్య, ముత్యాల రామూర్తి, ఉప సర్పంచ్ యాళ్ల ప్రసంగి, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

పాలకోడేరు: ఆరోగ్యమే మహాభాగ్యం అని భావించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి సచివాలయం పరిధిలోనూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు తెలిపారు. శృంగవృక్షం గ్రామ సచివాలయం 2 పరిధిలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ ప్రధానంగా బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకోవాలని, అన్ని రోగాలకు అవే మూలాధారమని అన్నారు. సర్పంచ్ జంగం సూరిబాబు మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు కలిదిండి కృష్ణంరాజు, ఉప సర్పంచ్ కలిదిండి ఆనందరాజు మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఇంటి పెద్ద కొడుకులా జగనన్న సాయపడుతున్నారని, వచ్చే ఎన్నికల్లో మరలా జగనన్ననే గెలిపించుకుందాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వరరావు, కటిక శ్రీదేవి, పేరిచర్ల కనకరాజు, బుంగా రమణబాబు, గునుపూడి రంగారావు, సోడదాసి నరేష్, మల్లుల సూర్యకళ, సొసైటీ అధ్యక్షుడు వీరవల్లి లక్ష్మణరావు, పెన్మెత్స శ్రీనివాసరాజు, సాగిరాజు హరివర్మ, గెడ్డం జోషి, డాక్టర్ డీఆర్ స్వర్ణలత, పి.రిచి, బొక్కా రాంబాబు, నూకల కుమార్, గుండు నాగేశ్వరరావు, ఎంపీడీవో మురళి గంగాధర్‌రావు, పంచాయతీ కార్యదర్శి దొంగా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



వీరవాసరం: తోలేరులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

ప్రజారోగ్యమే సీఎం జగన్ ధ్యేయం

కాళ్ల: రాష్ట్రంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మండలంలోని సీసలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పీవీఎల్ పరిశీలించి అనంతరం మాట్లాడారు. శిబిరంలో పలు విభాగాల్లో ప్రఖ్యాతి గాంచిన డాక్టర్లతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే వలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి సర్వే చేసి ఆరోగ్య అవసరాలను తెలుసుకున్నారని గుర్తు చేశారు. శిబిరంలో అంగన్‌వాడీలు తయారు చేసిన పౌష్టికాహారాన్ని నర్సింహరాజు పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, సర్పంచ్ బిళ్లకుర్తి ధనలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు గణేశ్న రాంబాబు, ఉండి ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వర్లు, బాతు మాణిక్యాలరావు, తోట శ్రీనివాసరావు, ఎంపీడీవో స్వాతి, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సకాలంలో టీకాలు వేయించండి

వీరవాసరం: చిన్నారులకు సకాలంలో టీకాలు వేయించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తల్లులకు సూచించారు. వీరవాసరం మండలం తోలేరు గ్రామంలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంలో 3,500కు పైగానే వ్యాధులకు ఉచితంగా వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, చవ్వాకుల సత్యనారాయణ, భోగిరెడ్డి శ్రీనివాస్, మండపాక రాంబాబు, వేండ్ర లీలాకృష్ణ, ఇంటి రాఘవేంద్రరావు, గొలగాని సత్యనారాయణ, గూడూరి ఓంకార్, మేకా శ్రీనివాస్, కడలి శ్రీరాములు, కె.జ్యోతి, ఎం.సుందర్రాజు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

భీమవరం అర్బన్: ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం భీమవరం మండలం యనమదుర్రు గ్రామంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించేందుకు వైద్యాన్ని చేరువ చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ 100 పడకల ఆస్పత్రి కోసం రూ.16 కోట్లు విలువ చేసే 4 ఎకరాల భూమిని ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, వైద్యాధికారిణి సీహెచ్ ధనలక్ష్మి, సర్పంచ్ బూరబత్తుల రామ్మూర్తి, ఉప సర్పంచ్ తిరుమల విజయ రామ్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు బద్దా శాంతారామ్, పుట్ల ప్రశాంత్, వర్ధనపు మాణిక్యాలరావు, నాగబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజారోగ్యం పదిలం

ఉండి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రజలందరి ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్కే ఆంజనేయరాజు అన్నారు. బుధవారం ఉండి మండలం పాములపర్రులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ కేశన శాంతకుమారి బలుసులరావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు వర్రే పైడియ్య, మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు తాటిపట్టి పెద వీరప్ప, మాజీ సర్పంచ్ నక్కా చెన్నకేశవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ జగన్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను యావత్ ఆంధ్రావని హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో కేశన బులసులరావు, జేసీఎస్ కన్వీనర్ బి.రామకృష్ణ, మంగిన శ్రీహరి, ఉప సర్పంచ్ వర్రే పెదరాఘవులు, దానం విద్యాసాగర్, మండల ప్రత్యేకాధికారి ఎం.రవికుమార్, ఎంపీడీవో ఏపీ అప్పారావు, డాక్టర్ పి.ధర్మతేజ్, డాక్టర్ కీర్తన, డాక్టర్ సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.



ఆకివీడు: అజ్జమూరు శిబిరంలో వైద్య సేవలను పరిశీలిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పాలకోడేరు: శృంగవృక్షంలో అంగన్‌వాడీల స్టాల్‌ను పరిశీలిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్



భీమవరం అర్బన్: యనమదుర్రులో జరిగిన శిబిరంలో సేవలు అందిస్తున్న వైద్యులు



ఉండి: పాముపర్రులో కిట్‌లు అందిస్తున్న సర్పంచ్, ఎంపీపీ, వైఎస్సార్ సీపీ నాయకులు



కాళ్ల: సీసలిలో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న నర్సింహరాజు

గాంధీజీ బాటలో ప్రభుత్వ పాలన

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

వీరవాసరం: మహాత్మా గాంధీజీ ఆశయ బాటలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం మండలం తోలేరు గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించే దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు, కుల,మతాలకు అతీతంగా తమ ప్రభుత్వం పాలన చేస్తుందని అన్నారు. గతంలో చంద్రబాబు పాలనకు, నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు ఎప్పుడో గుర్తించారని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా 175 సీట్లకు గానూ 175 సీట్లను కచ్చితంగా గెలుచుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం



తోలేరులో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

తోలేరు పంచాయతీ పరిధిలో నరసన్న చెరువు గట్టు వద్ద వేరా బ్యాక్ ఫీడ్ కంపెనీ నిర్మించిన తాగునీటి వాటర్ ప్లాంట్‌ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్‌కుమార్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, చవ్వాకుల సత్యనారాయణ, వేండ్ర లీలాకృష్ణ, భోగిరెడ్డి శ్రీనివాస్, గొలగాని సత్యనారాయణ, మండపాక రాంబాబు, ఇంటి రాఘవేంద్ర, కడలి శ్రీరాములు, డీవీడీ ప్రసాద్, మేకా శ్రీనివాస్ పాల్గొన్నారు.

మంచి చేయడమే సీఎం జగన్‌కు తెలుసు

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు
- పాందువ్వలో గడప గడపకు మన ప్రభుత్వం

ఉండి: తనను నమ్మి అధికారమిచ్చిన ప్రజలకు రాజకీయాలకు అతీతంగా మంచి చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తెలుసని.. ఇచ్చిన అధికారాన్ని అడ్డు పెట్టుకుని ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు తెలిసిన విద్య అని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. బుధవారం మండలంలోని పాందువ్వలో వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు అల్లూరి రాంబాబు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గామహంకాళి, రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, ఏఎంసీ చైర్మన్ నక్కా వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ తాటిపట్టి పెదవీరప్ప, ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. గ్రామంలోని ప్రతి ఇంటా వీరికి అపూర్వ స్వాగతం లభించింది. మహిళలు హారతులు పట్టి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమావధిగా పరిపాలన చేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. పాదయాత్ర సమయంలో ఇచ్చిన ప్రతి మాటను గుర్తుపెట్టుకుని దాని ప్రకారం ప్రజలిచ్చిన అధికారంలోకి రాగానే ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని అన్నారు. కార్యక్రమంలో గొంతే హరీష్, పెన్మెత్స సుబ్బరాజు, కలిదిండి రామసీతమ్మ, అరివెల్లి బలరాముడు, సోడదాసి శ్రీనివాస్, గాతల వెంకన్న, నేతల పాపారావు, దవిలి అప్పారావు, దవిలి నాగేశ్వరరావు, సర్పంచ్ గోగులమండ చినకృష్ణమూర్తి, కరిమెరక శివ నాగరాజు, ఏఎంసీ డైరెక్టర్ గుండు నాగేశ్వరరావు, ఎంపీటీసీ నిమ్మల కేశవకుమార్, జి.సుందర్‌కుమార్, రామరాజు, బడుగు బాలాజీ, చింతలపాటి రఘు, కన్నా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న పీవీఎల్ నర్సింహరాజు

మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి

ఆకివీడు: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని, మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే బాధ్యతలు స్వీకరిస్తారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. పార్టీ ఆకివీడు మండలాధ్యక్షునిగా అన్యం కృష్ణ ప్రమాణ స్వీకారోత్సవ సభ గుమ్ములూరులో పార్టీ గ్రామ అధ్యక్షుడు చిక్కాల రామాంజనేయులు(చిన్నా) నివాసంలో బుధవారం జరిగింది. సభకు ముఖ్యఅతిథిగా హాజరైన పీవీఎల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు జేస్తున్న సంక్షేమ పథకాలు, పరిశ్రమలు, అభివృద్ధి కార్యక్రమాలు, వైద్యం, విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు గతంలో ఏ పార్టీ అమలుజేయలేదన్నారు. మండలంలో వైఎస్సార్ సీపీకి అత్యధిక మెజార్టీ వచ్చేలా కృష్ణతో పాటు అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, ఏఎంసీ చైర్మన్ ఎస్కే రసూల్ బీబీ, నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, వానపల్లి బాబూరావు, సర్పంచ్ కోట అనంతలక్ష్మి, పుప్పాల పండు, గుండా సుందర రామనాయుడు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ ఆకివీడు మండలాధ్యక్షుడు కృష్ణ ప్రమాణ స్వీకారోత్సవ సభలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

వైఎస్సార్ సీపీలో చేరిన జనసేన నాయకులు

ఆకివీడు మండలం గుమ్ములూరు గ్రామానికి చెందిన ఏడుగురు జనసేన పార్టీ నాయకులు వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు అన్యం కృష్ణ ఆధ్వర్యాన పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన పోలిశెట్టి ఉమామహేశ్వరరావు, కొమ్ము సతీష్, దండేష్, బాబి, పండు, ప్రతాప్, రాజేష్‌లకు పీవీఎల్ నర్సింహరాజు వైఎస్సార్ సీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

లెర్నింగ్ ప్రాజెక్ట్‌పై దృష్టి సారించాలి

సాక్షి, భీమవరం: స్థానిక విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నందు స్పార్క్ ట్యాంక్ –2023 ఫైనల్స్ కార్యక్రమం జరిగినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ దశిక సూర్యనారాయణ తెలిపారు. విద్యార్థులలోనైన కంటెంట్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. టెక్నాలజీ, కమ్యునికేషన్ స్కిల్స్‌ను విద్యార్థులు అభివృద్ధి చేసుకోవాలన్నారు. అన్ని శాఖల సహాయంతో లెర్నింగ్ ప్రాజెక్ట్‌లను చేయాలని సూచించారు. స్పార్క్ ట్యాంక్ –2023 ద్వారా ప్రాజెక్ట్‌లు చేసిన బృందాల్లో విజేతలను ప్రకటించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో మొత్తం 120 జట్లు పాల్గొన్నాయని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్, డాక్టర్ ఎంకే కౌశిక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

పేకాట స్థావరంపై దాడి

ఉండి: మండలంలోని యండగండి ఖండ్రిక వద్ద నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు బుధవారం దాడి చేశారు. ఈ దాడిలో ఏడుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.6,20,660 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై ఆకురాతి సూర్యనారాయణ తెలిపారు.

పథకాల అమలులో సీఎం జగన్ ముందంజ

బొండాడ గ్రామంలో ప్రజా సంకల్ప పాదయాత్ర

కాళ్ల: సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దేశంలోనే ముందుంటున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు తెలిపారు. మండలంలోని బొండాడ గ్రామంలో బుధవారం ప్రజా సంకల్ప పాదయాత్ర పురస్కరించుకుని ఉండి ఏఎంసీ మాజీ చైర్మన్ మన్నే నాగరాజు ఇంటి వద్ద గ్రామ పెద్దలు, వైఎస్సార్ సీపీ నాయకులతో సమావేశమయ్యారు. పీవీఎల్ మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర ఏళ్లలో బొండాడ గ్రామాభివృద్ధికి సుమారు రూ.15.50 కోట్లు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఇచ్చినట్లు చెప్పారు. నిత్యం ప్రజల కోసం ఆలోచించే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నర ఏళ్లలో 95 శాతం అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించారని గుర్తు చేశారు. మిగిలిన ఐదు శాతం కూడా ప్రజలకు అందించాలనే సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం అందిస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చి మహిళలు, ప్రజలను చంద్రబాబు మోసం చేశారన్నారు. కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కరోనా కష్టకాలంలో కూడా సంక్షేమ పథకాలు ఆపకుండా అందించారని గుర్తు చేశారు. ప్రజా సంకల్ప పాదయాత్ర ద్వారా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని, ప్రజలు పొందిన సంక్షేమ పథకాలను తెలియజేయాలనే ఆలోచనతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. అంతేకాక గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామన్నారు. సమావేశంలో పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో రోడ్లు, శ్మశాన వాటిక సమస్యలను పీవీఎల్ దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నర్సింహరాజును గ్రామ పెద్దలు సత్కరించారు. అనంతరం పార్టీ నాయకులు గ్రామ పెద్దలతో కలిసి గ్రామంలో ప్రజా సంకల్ప పాదయాత్ర నిర్వహించారు. సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మన్నే వరలక్ష్మీ నాగరాజు, జెడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, కోపల్లె సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయ రామకృష్ణంరాజు, ఉండి ఏఎంసీ చైర్మన్ బి.వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ గణేశ్న రాంబాబు, మన్నే శ్రీనివాస్, కందుల హనుమ, పెన్మెత్స రంగరాజు, కట్టా వెంకటరావు, మందపాటి రవి, మందపాటి సోమన్న, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



గ్రామంలో పాదయాత్ర చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, పార్టీ నాయకులు

అన్నింటా ముందున్న మహిళ

కాళ్ల: నాటి బాలికలే నేటి మహిళలుగా ఖ్యాతి గడించి అన్ని రంగాల్లోనూ ముందుంటున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఏలూరుపాడు జెడ్పీ హైస్కూల్‌లో అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది విద్యార్థులకు పోషకాహారం, ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు. సీసలి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పీవీఎల్ బాలికలకు ఆరోగ్య సూత్రాలు తెలియజేశారు. ఆయా కార్యక్రమాల్లో అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బాలికలకు పౌష్టికాహారంపై సూచనలు ఇస్తున్న దృశ్యం

అజ్జమూరులో..

ఆకివీడు: బాలికలు క్రమశిక్షణ, మంచి చదువుతో ఉన్నత స్థితికి చేరుకోవాలని మండల పరిషత్ అధ్యక్షురాలు కఠారి జయలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే రసూల్ బీబీ, ఎంపీడీఓ కందుల వాణి అన్నారు. మండలంలోని అజ్జమూరు గ్రామంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రత్నకుమారి మాట్లాడుతూ బాలికలకు చిన్నప్పటి నుంచి పౌష్టికాహారాన్ని అందజేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చెలంకూరి చలపతిరావు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.